


"తుమ్ కౌన్ హై ?"

"మై ఆంధ్రా హూఁ"

"నేనూ ఆంధ్రుణ్ణే !" అని నవ్వాడు, రామపాదం.

ఆ నవ్వులో విషాదరేఖ కూడా తొంగి చూస్తోంది.

"ఏ జిల్లా ?" అన్నాడు ప్రభాకరశాస్త్రి.

"కృష్ణాజిల్లా."

"కాటికాపరి వృత్తికి, అక్కడ నుంచి ఇక్కడకు రావాలా ?"

"కాశీలో మరణిస్తే ముక్తి కదా !" అన్నాడు రామపాదం.

"ముక్తి కోసమే వారణాసి చేరావా ?"

"అల్లాగూ అనుకోవచ్చు ! అదంతా ఒక గాథ !"

"వినవచ్చునా ?"

"మీకేమీ పనిలేదా ?"

"ఇది కూడా ఒక పనే అనుకో !"

రామపాదం నవ్వి ఆసన శుద్ధిగా కూర్చున్నాడు.

"ఆ గాథ మా ముత్తాతల నాటిది ! ఆయన పేరు ప్రభాకరశాస్త్రి ! అదేమిటి ఆశ్చర్యంగా చూస్తున్నారు ?"

"ఏమీలేదు—కానీ ?" అన్నాడు శాస్త్రి.

"మా ముత్తాత బ్రాహ్మణుడెల్లా అయాడనా మీ ఆశ్చర్యం ?"

శాస్త్రి అతని వంకే చూస్తున్నాడు.

"నేను బ్రాహ్మణుణ్ణి కాదులెండి ! ఆయన ఒక పంచమ స్త్రీని వలచాడు. భార్య ఉన్నా, ఆమెతో సంబంధం పెట్టుకున్నాడు!"

"అల్లాగా !"

"కావడానికి ఆయన వేద పండితుడే ! అల్లా సంబంధం పెట్టుకున్నవాళ్ల గాథలు, పురాణాల్లో కూడా ఉన్నాయి !"

"సరే !"

"ఆయనకు చేసుకున్న పెళ్లానికి ఇద్దరు కొడుకులు ఉన్నా, వలపు చెడ్డది కదా ! ఆ హరిజన స్త్రీ పరమ సౌందర్యవతి కనుక, ఆయనను ఆకర్షించింది."

"ఆ స్త్రీకి అంతకు ముందు పెళ్లి అయిందా ?"

"జటిలకు పెళ్లి కాలేదు, శాస్త్రిగారి సంపర్కం వల్ల ఆమెకు కడుపు వచ్చింది. ఆ కులం వారు ఆమెను వెలివేశారు."

"శాస్త్రిగారిని, ఆయన కులం వాళ్ళు వెలివేయలేదా ?"

"అది రహస్య వ్యాపారం కనుక వేయడానికి వీలులేకపోయింది. వారిద్దరూ ఎప్పుడూ పట్టుబడడం జరుగలేదు. జటిల తనకు కడుపు ఎవరి వల్ల వచ్చిందో చెప్పలేదు. ముసుగు వేసి ఎవరో మీద పడ్డారని బొంకింది.

ఆ వెలి పోవాలంటే 'కులతప్పు' క్రింద ఆమెకు 'కులపెద్ద'లు జరిమానా వేసి కట్టమన్నారు. "దాని కలవి కాకపోయినప్పుడు, పాపం ! ఆడదేమి చేస్తుంది ? ఏదో గ్రహపాటు జరిగిపోయింది" అని వారు ఆమెను కనికరించారు. ఆ సొమ్ముతో వారంతా కల్లు త్రాగేసి వెలి తీసేశారు."

"అంతటితో ఆ సంబంధం సమసి పోయిందా ?" అన్నాడు శాస్త్రి.

"లేదు, జటిలమ్మ శాస్త్రిగారి యింటికి పని కోసం వెళ్లినట్లుగా వెడుతూ ఉండేది. వీధి పావిట్లో కూర్చొని పనులు చేసేది"

"ఆయన వాళ్ల యింటికి వెళ్లేవాడు కాదా ?"

"వెళ్లేవాడు! ఎల్లా వెళ్లే వాడంటే— ఇల్లా, ఇంతకుముందు చెప్పానుకదా — కొంత కాలం ఆమెను వెలివేశారని! ఆ వెలి వేసి ఎపుడు ఆమె దూరంగా వేరే గుడిసె వేసుకుని అందులో ఉండేది. వెలి పోయిన తర్వాత కూడా ఆమె తన సమాజంలోకి వెళ్లకుండా అక్కడే ఉండిపోయింది. శాస్త్రి గారే గుట్టుగా అక్కడకు వెడుతూ ఉండే వారు—నరమానవుడి కంట పడకుండా!"

"ఆమె చుట్టాలకు కూడా యీ రహస్యం తెలియదా ?"

"చాలాకాలం వరకూ తెలియదు. ఆమె అన్న పెద్ద భూత వైద్యుడు. అతనికి రహస్యంగా తనకాయన మీద మనస్సున్నదనీ, తన యిష్టప్రకారమే అల్లా జరిగిందనీ చాలా కాలానికి చెప్పేసింది. ఆయన జోలికిపోవద్దని కాళ్లు పట్టుకుంది—జటిలకు కొడుకు పుట్టిన తర్వాత చెప్పింది. తిరిగి పెళ్లి చేసుకోనంది. ఆ అన్న కూడా 'వెలి' పోయినది కదా అనీ, వ్యవహారం సమసిపోయింది కదా—అనీ, ఊరు కున్నాడు. ఆమె మీద జాలి కూడా కారణమే."

"భూత వైద్యుడా!"

"అవును, మా కులం వారి శాబరం పారినట్టుగా, మిగతా కులాల వారికి పారదు"

"ఎందుచేత ?"

"అర్జునుడికి పాశుపతాస్త్రం ఇచ్చే సందర్భంలో శివుడు శబరుడయాడు. పార్వతి కిరాత స్త్రీ అయింది. ప్రమధ గణాలు కూడా కిరాతులయారు. ఆ ప్రదేశంలో కిరాతులు అమ్మగారి దగ్గరా, అయ్యవారి దగ్గరా అనేకమంత్రాలు నేర్చుకున్నారు. అనాచారంతో ఉన్న వాళ్లకి దేశ భాషలో చెప్పారు.

తెలుగులో ఆ మంత్రాలను కోయలు నేర్చుకున్నారు. అవి రామబాణాలల్లే పని చేస్తాయి. శబరుల మంత్రాలు శాబరాలు, ఆడవాళ్లు చేసే ప్రయోగం ఇంకా ఉగ్రంగా ఉంటుంది."

"అవి, మీ కెల్లా వచ్చినై ?"

"మాదీ వైదికాచారం కాదుగా! మేమూ శబరులవంటి వారమే! ఆ మంత్రాలు మాకు నోరు తిరుగుతై, తేలు కుట్టిందనుకో, కుట్టినవాడు వస్తాడు. నీకు కుట్టలేదు — వాడికి! అని అంటామనుకో! కుట్టినవాడి నొప్పి పోయి ఎవడి వంక చూపించామో వాడికా బాధ కలుగుతుంది. వాడు ఏడుస్తాడనుకో! నీకు కాదు ఆ గోడకు అంటే, ఆ గోడ పెచ్చు ఊడి కింద బడుతుంది! మంత్రాల సత్తా—అల్లా ఉంటుంది."

"అసలు ఈ మంత్రాలన్నీ నిజమంటావా?" అన్నాడు శాస్త్రి.

"ఏమిటీ ?" అని రామపాదం శాస్త్రి వంక తీక్షణంగా చూశాడు. అతడేమి ఉచ్చరించాడో తెలియదు. శాస్త్రి వెంటనే కడుపు నొప్పితో గిల గిల లాడి పోయాడు.

వెంటనే రామపాదం నవ్వి అతని వంక జాలిగా చూచి, ప్రయోగం ఉపసంహరించాడు.

"తెలిసిందా, నా తడాఖా ? ఇది చాలా చిన్నది. కొన్ని ప్రయోగాలు చాలా చిత్రంగా ఉంటాయి. ఒక మాంత్రికుడు మధ్యవాణ్ణి ఫలానా వాడితో ఫలానా మాట నేను చెప్పానని చెప్పిరమ్మంటాడు.

అది ప్రయోగం అన్నమాట! అతణ్ణి సాధనంగా మాంత్రికుడు ఉపయోగించుకున్నాడు. అది ప్రయోగమని ఆ మధ్యవాడికి తెలియదు. అమాయికంగా చెప్పడానికి వెడతాడు. ఆ మధ్యవాడు ఆ మాటలు ఉచ్చరించిన వెంటనే అవతలివాడు చస్తాడు.

అవతలవాడు మాంత్రికుడయితే ఏమి చేస్తాడో తెలుసా ? ఆ మాంత్రికుడు చెప్ప మన్నాడనే మాట పూర్తికాక ముందే, దానిని చెప్పనీయకుండా ఆ మధ్యవాడి మూతి మీద కొడతాడు దానితో అది ఆగిపోతుంది వాడు రక్షింపబడతాడు మధ్యవాణ్ణి ఇల్లాంటి రాయబారాలు తీసుకురావద్దని, మందలించి పంపించేస్తాడు!"

"సరే! ఈ విషయం తేలేది కాదు — వదలివేయి!"

"ఎల్లా వదలివేస్తాను! నీకు కడుపు నొప్పి వచ్చిందా ? లేదా ? ఇల్లాంటి క్షుద్ర విద్యలు మహమ్మదీయులలో కూడా ఉన్నాయి."

"అల్లాగా! తర్వాత కథ ఏమిటి ?"

"ఏముందీ! జటిల అన్న 'దయ్యాల పోతు' అని చెప్పాను కదా! అతడు ప్రభాకర శాస్త్రి భార్యకు ప్రయోగం చేశాడు. ఆయమ్మ 'కలరా' వచ్చి చచ్చిపోయింది.

"ఎందుకు చేసినట్లు ?"

'జటిలకు కొడుకు పుట్టాడు కదా! శాస్త్రి గారి ఆస్తి అంతా కాజేయాలని ఆమెకు బుద్ధి పుట్టింది. ఆయన స్వకుల వంశం అంతా నిర్మూలం అయితే తన కొడుకుకు ఆ ఆస్తి అబ్బుకోవాలని దురూహ!"

"శివ శివా!"

"ఆ ప్రయోగం సంగతి శాస్త్రిగారి పెద్ద కొడుకు పసికట్టాడు. ఆ చిహ్నలేవో అతనికి గోచరించాయి. ఎవరు ప్రయోగం చేసి వుంటారా— అని ఆలోచించాడు. ఆచూకీ తీసుకున్నాడు. తన తండ్రికి జటిలతో ఉన్న పొత్తును తెలుసుకోగలిగాడు. జటిల అన్న, ఈ పని చేసి వుంటాడని నిర్ణయించుకొని, ఆ విద్య తెలిసిన వాళ్ల దగ్గఱ ధృవపఱచుకున్నాడు.

### గ్రంథాలయం

కదలని కాగితమ్మీద
చలనంలేని అక్షరంలా విల్సుంది
అల్మార
గదిలో ఓ మూల—
తల మీద
పంకాల మడిగుండాలు తిరుగుతున్నాయి
అల్మారా గుండెలో
నేత్రాలు నిదురోతున్నాయి
నేత్రాల పుటలు విప్పితే
కళ్ల ఊటల వెనుక
గత చరిత్రవు గనులు బయటు పడతాయి
కానీ,
అల్మారా మౌనం
దాని ముందున్న నేనూ మౌనం
మౌన వీణమీద
నిశ్శబ్ద రాగాలు
గాలిలో గదంతా అల్లుకుపోతున్నాయి.

— కందుకూరి శ్రీరాములు

బయట పడ్డాడు. తండ్రితో ఆ పిల్లి పోత్తే తన తల్లి చావుకు కారణమని వాదించాడు. శాస్త్రి నమ్మలేదు. తన పద్ధతి మార్చుకోలేదు. తండ్రి దారికి రాడని తెలిసి తన తమ్ముణ్ణి కృష్ణానది అవతల ఉన్న అమ్మమ్మగారింట్లో అప్పగించి వేశాడు.

తాను ఆ యింట్లోనే వేరే పొయ్యిపెట్టుకున్నాడు. తండ్రిని 'యాగి' చేయడం ప్రారంభించాడు. దానితో జటిలమ్మ బ్రతుకు బయట పడింది. శాస్త్రిగారి సావిట్లోకి జటిలమ్మ రావటం 'బంద్' అయింది. జటిలమ్మ గుడిసెలోకి మరి శాస్త్రిగారు అడుగు పెట్టడానికి వీలులేక పోయింది.

జటిల కనబడ్డప్పుడల్లా చుఱ చుఱా చూడడం ప్రారంభించాడు. జటిలకు కోపం వచ్చింది. ఒక రోజున లక్ష్యం లేకుండా నడి బజారులో అతన్ని రాచుకుపోయింది విసురుగా.

అతనికి కోపం వచ్చింది. ఆ రాపిడికి క్రింద బడి లేచాడు. ఒళ్లు తెలియలేదు. అమాంతంగా జటిలను ఎత్తుకున్నాడు. దగ్గర ఉన్న కృష్ణానదిలో విసిరేశాడు. అక్కడ సుడి గుండం వుంది. గిరగిరా తిరిగి మునిగిపోయి శవం మాత్రం పైకి లేచింది.

"హరిహరీ! స్త్రీ హత్య!" అన్నాడు, శాస్త్రి.

అంతటితోకథ పూర్తికాలేదు. 'దయ్యాల పోతు' వెంటనే వచ్చాడు. ఆవేశంతో గొడ్డలి తీసుకుని అతని తల నరికి కృష్ణలో పార వేశాడు.

"శివ శివా! బ్రహ్మహత్య!"

"జటిల ఆసించినట్లుగా శాస్త్రిగారి ఆస్తి జటిల సంతానానికి దక్కలేదు. ఇక శాస్త్రిగారి అటు తాను ప్రేమించిన స్త్రీ, ఇటు పెద్ద కొడుకూ పోయేసరికి, విరక్తి కలిగి హిమాలయాలకు తపస్సుకు పోయాడు.

శాస్త్రిగారి చిన్న కొడుకు కృష్ణ అవతల ఉన్నాడు జటిల అన్న ప్రయోగం నది దాటి వెళ్లదు. తాను నది దాటి వెళ్లి ప్రయోగం చేద్దామా— అనుకుంటే, చెల్లెలు పోయిన శోకంలో కొంత కాలం అది సాధ్యం కాలేదు. తర్వాత పోలీసులు చుట్టుముట్టి కేసుపెట్టి అతనిని శిక్షించారు. శిక్షించక ముందే చేద్దామనుకుంటే, తాను ప్రయోగం చేసి శాస్త్రిగారి భార్యను చంపిన విషయం అంతకు ముందే అల్లరి అయింది కదా! దానిని వారు ఎవరి చేతనైా తిప్పించుకోవచ్చు! అందుచే ఆ పని జరుగలేదు. జటిల సంతానం మాత్రం దుష్ఫలితాన్ని అనుభవిస్తోంది."

"అదెల్లా?"

"అకాల మరణం పొందిన శాస్త్రిగారి పెద్దకొడుకు బ్రహ్మరక్షస్సు అయ్యాడు. జటిల సంతానం మీద విరుచుకు పడ్డాడు! ఎల్లాగంటే, ఒక మగపిల్లవాడు పుట్టగానే ఆ బిడ్డ తల్లిని పొట్టను పెట్టుకుంటాడు!"

"బిడ్డనే చంపి నిర్వంశం ఎందుకు చేయడు?"

"అల్లా చేసినా అదొక పక్షమే! కాని చేయడు! ఎందుకు చేయడో మనకు తెలియదు. చచ్చిపోయిన వాళ్ల ఊహలు మన ఊహలకంటె భిన్నంగా ఉంటాయి! అందులో బ్రహ్మరక్షస్సు! ఒక్కమాటు నిర్వంశం చేయడం ఇష్టంలేక, ఆ సంతానాన్ని కొంత బ్రతుకనిస్తూ వేధించాలని ఉద్దేశం కావచ్చు!

ఇలా, మగబిడ్డ పుట్టిన వెంటనే తల్లి చచ్చిపోవడానికి, బ్రహ్మరక్షస్సే కారణమని, హిమాలయాలలో నుంచి వచ్చిన ఒక యోగి మా అయ్యతో చెబుతూ ఉండగా విన్నాను. ఆయన సిద్ధపురుషుడట! అందుచేత నేను పెళ్లి చేసుకోవడమే మానివేశాను!"

"కాశీ ఎందుకు చేరినట్లు?"

"కాశీ చేరితే అయినా కర్మం తప్పుతుందేమోనని, మా అయ్య ఆశపడ్డాడు. కాని తప్పలేదు."

"ఆ హత్య జటిల సంతానం చేసింది కాదుకదా!"

"హత్య కాకపోవచ్చును కాని, శాస్త్రిగారి భార్య మరణానికి అన్నను ప్రోత్సహించింది జటిలమ్మే కదా! అసలు మూడింది అక్కడే కదా!"

"అల్లాగే, శాస్త్రిగారి పెద్దకొడుకు చేసిన స్త్రీ హత్య కూడా శాస్త్రిగారి వంశాన్ని వెంటాడుతోందేమో!"

"కావచ్చు! శాస్త్రిగారి రెండవ కొడుకు సంతానం ఉందని విన్నాను. మీ మాటను బట్టి చూస్తే, మీరు శాస్త్రిగారి బ్రాహ్మణ సంతానంలో వారు కారు కదా?"

"అవును"

"అయితే, మీ వంశాన్ని జటిల ఎల్లా బాధిస్తోంది?"

"జటిల పిశాచ మయింది. ఆ బ్రాహ్మణ సంతానంలో ఎవరికో ఒకరికి పిచ్చి ఎక్కుతుంది! వాళ్లు దానిని బాగు చేసుకుంటూ ఉంటారు. పిశాచం బ్రహ్మరాక్షస్సు అంత తీవ్రమయినది కాదు కదా!"

"ఎంత పీడించినా ఆ ఆస్తి తన కుటుంబానికి చెందుతుందనే ఆశలేదు కదా!"

"నిజమే! దానికి 'లా' తెలియదు కదా! దాని కేదో ఒక భ్రాంతి ఉంటుంది. లేదా, ఒక కక్ష ఉంటుంది. పెద్దకొడుకు తనను చంపిన వాడు కదా! అతనినేమీ చేయలేదు. బ్రహ్మ రక్షస్సుకు పిశాచం లోకువే కదా!"

"మీరు ఇక్కడకు ఎందుకు వచ్చినట్లు?"

"దాని సంతానం ఫలానాచోట ఉన్నదని



దేన్నైనా ఉపాయం వుందంటే పిన్నీ..ఆయనొచ్చే సరికే ఇట్లా చుట్టుకుని - 'చీరలన్నీ వేసి ఆరిన్నెలు తీసుకున్నా' నంటే సరి- పరిగెత్తుకెళ్లి కొత్తచీరలు తెచ్చేస్తారు......

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరలపట్టి పంప బడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan (A.M.) SONEPAT.131001.





సంతానము గర్భాశయ వ్యాధులు, సెక్స్ అంతరంగిక సమస్యలు, సుఖ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవ చికిత్స. పోస్టుద్వారాకూడా చికిత్స కలదు.

సరోజ నర్సింగ్ హోమ్,

డాక్టర్ యన్. సరోజిని, డాక్టర్ వి. మధు

H.O. కొత్తపేట చౌకు, కె. టి. రోడ్, విజయవాడ—1.

బ్రాంచి: శిలంవారివీధి, జిన్నాటవర్, గుంటూరు.



DIVYA®

SUPER-DELUXE

PENS & BALLPENS




PHONE: 77437

JAGDISH AGENCY (INDIA)

PULIPATIVARI ST.,

VIJAYAWADA.520001. (A.P)


# రామపాదం

నాకొక జ్యోతిష్కుడు చెప్పాడు. జ్యోతిశ్శాస్త్ర బలం వల్ల అల్లా చెప్పడం కష్టం! అయినా అది నిజమో కాదో తేల్చుకోవడానికి వచ్చాను. నిజమయింది.''

''మీకు ఆ చెప్పిన ఆయన ఇంకొక విషయం కూడా చెప్పి వుండాలి. ఆ సంతానం ఉన్నంత కాలం మీకు పిశాచ పీడ తప్పదని! అవునా?''

ప్రభాకరశాస్త్రి శిరఃకంపనం చేశాడు.

''నాతో రండి!'' అని రామపాదం, శాస్త్రిని గంగ ఒడ్డుకు తీసుకు వెళ్ళాడు.

''మీ పేరు?''

''ప్రభాకరశాస్త్రి!''

''అయితే ఆ పేరే వన్నమాట!''

''మన మిద్దఱం భిన్న కులాల వాళ్ళ మయినా, మన వంశానికి మూల పురుషుడు ఒక్కడే! కలియవలసిన యోగ మున్నది. కలిశాం.''

''నేను కాపలా వుండే శ్మశానం దగ్గఱకు, నేను వెనుక మా నాన్నగారితో మాట్లాడానని చెప్పానే— ఆ సిద్ధ పురుషుడు వచ్చి, ఇవాళ నాకు మృత్యువున్నదని, కొద్ది దినాల క్రితం చెప్పి వెళ్ళాడు!''

''అదేమిటి?'' అన్నాడు శాస్త్రి ఆశ్చర్య పడుతూ.

''నాకు ఆశ్చర్యం కలిగింది. ఇంత త్వరలో నాకు మృత్యువు ఎల్లా వస్తుందా— అని! జటిల వంశంలో నేనొక్కడినే మిగిలాను. నా ఒక్కడి కోసం ఆ జటిల మీ కుటుంబాన్ని బాధించడం న్యాయం కాదు.

నేనామె పైశాచిక జన్మను నివృత్తి చేయలేను. నేను గతిస్తే ఆమెకా భ్రాంతి పోయి మిమ్మల్ని పీడించడం మాను కుంటుందని ఇప్పుడే తోచింది. తర్వాత ఆమె కాజన్మ కూడా పోవచ్చు!

అందుచేత నేను మీ కుటుంబానికి మేలు చేయదలచుకున్నాను. నా మృత్యువు వల్లనే మీకా మేలు జరుగుంది''అన్నాడు రామపాదం.

''ఆ పని చేయవద్దు!'' అన్నాడు, శాస్త్రి ఏడుస్తూ.

''అల్లా అనకండి, ప్రభాకరశాస్త్రిగారూ? నాకు కాశీలో మృత్యువు కలుగుతోందంటే, అది సామాన్యమయిన విషయమా! కేవలం ముక్తి! అందరూ శరీరపాతం అంత తేలికగా చేయగలరా!''అని, రామపాదం గబగబా ఒక పడవమీదికి వెళ్ళిపోయి, గంగా నదిలో ''హరహరా'' అని దూకేశాడు.

శాస్త్రి తెల్లబోయి, తిరిగి అతడు తేలుతాడేమోనని చూశాడు తేలలేదు. నిట్టూర్చాడు.

ఏడ్చాడు, రామపాదం కోసం!

వెంటనే గంగాస్నానం చేశాడు.

కాశీ విశ్వేశ్వర దర్శనం, విశాలాక్షి దర్శనం చేశాడు.

కాలభైరవ దర్శనం చేశాడు.

జ్యోతిష్కుడు చెప్పినది, నిజమో కాదో, తేల్చుకోవాలనే ఆసక్తితో వచ్చాడు కాని వేరు అభిప్రాయం ఏమీలేదు.

రామపాదానికి ఆ దినాన, మృత్యువున్నదని శాస్త్రికి తెలియదు.

ఆ మృత్యువు తన వారి కుపకారకంగా వస్తుందని తెలియదు. రామపాదం త్యాగాన్ని మనస్సులో ప్రస్తుతించాడు అతనికి సాక్షాత్తు ముక్తి వస్తే మంచిదే! లేదా ఉత్తమ లోకాలయినా కలుగుతవనుకున్నాడు.

జ్యోతిష్కుడీ విషయం ఎల్లా చెప్పగలిగాడా అని ఆశ్చర్యపడ్డాడు. బహుశః అతడు ఉపాసకుడు కూడా కావచ్చుననుకున్నాడు.

తండ్రి నాట, మళ్ళీ ఇటీవల రామపాదానికి దర్శన మిచ్చిన ఆ సిద్ధపురుషు డెవరయి ఉంటాడు. అతడు వీరి దగ్గరకు రావడానికి హేతు వేమిటి? అని ఆలోచించాడు.

ఆ సిద్ధపురుషుడు ప్రభాకర శాస్త్రిగారు కాదు కదా!

అయితే ఆయన 'జటిల' పిశాచ జన్మ నివృత్తి చేయలేడా?

చేయడానికిష్టము లేదేమో!

బ్రహ్మరక్షస్సు వీరిని బాధించకుండా వారించలేడా?

అదీ ఇష్టంలేదేమో! ఎవరి కర్మ వారను భవించవలెనేమో!

అతడు ఇంతకాలం జీవించి ఉంటాడా?

తపశ్శాలులూ, సిద్ధపురుషులూ వందలాది సంవత్సరాలు ఉండవచ్చును కదా!

ఆయనలో కూడా దోషం ఉన్నది కదా!

ఆ దోషాన్ని తపోగ్ని వల్లా, వైరాగ్యం వల్లా కాల్చివేసుకున్నాడేమో!

అన్నీ ''ఏమో!'' లుగా ఉన్న ఊహలు.

ఏమయినా రామపాదం ఉత్తముడు!

తన కుటుంబానికి ఉపకారం చేసినవాడు!